ఘనంగా మహిళా దినోత్సవం

నార్నూర్: గాదిగూడలో గర్భిణులకు సీమంతం చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఉట్నూర్, మార్చి 6: ఉట్నూర్‌లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆవరణలో బుధవారం మహిళా ఉద్యోగులు, కుటుంబ సభ్యులతో కలిసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఆర్టీసీ బస్సు ప్రయాణంలో ఎక్కువ ఆదాయం తీసుకొచ్చిన మహిళా కండక్టర్లు ఉషా, సంగతను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సూపరిటెండెంట్ రాజయ్య మాట్లాడుతూ.. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కృష్ణ, వెంకటేశ్, అజార్, వంశీ, నారాయణ్, మూర్తి, రవి, అరవింద్, కల్పన పాల్గొన్నారు.

పురోగతిని వేగవంతం చేయండి

నార్నూర్, మార్చి 6: మహిళల పురోగతిని వేగవంతం చేయడమే తమ లక్ష్యమని జిల్లా మిషన్ కోఆర్డినేటర్ యశోద పేర్కొన్నారు. బుధవారం గాదిగూడ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళాసాధికారత, భేటీ బచావో.. బేటీ పడావో, మహిళల హక్కులు, చట్టాలు, మహిళకు సంబంధించిన పథకాలు, సఖీ సేవలు, గృహహింస నిరోధక చట్టం తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. సూపర్‌వైజర్లు ప్రదీపిక, లక్ష్మి, వందన, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

8న మహిళా దినోత్సవ సభ

ఆదిలాబాద్ రూరల్, మార్చి 6 : అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభను జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 8న నిర్వహిస్తున్నట్లు తుడుందెబ్బ ఆదివాసీ మహిళా సంఘం అధ్యక్షురాలు గొండం రేణుక తెలిపారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో సభ కర పత్రాలను మహిళలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన

ఎదులాపురం, మార్చి 6: మహిళలు ఆరోగ్యం విషయంలో అవగాహన పెంపొందించుకోవాలని అర్బన్ సీడీపీవో వనజ అన్నారు. బుధవారం అంకోలిలో అర్బన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి, సూపర్‌వైజర్ నీరజ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

8న డైట్ కాలేజీలో మహిళా దినోత్సవం

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో డైట్ కాలేజీలో ఈ నెల 8న మధ్యాహ్నం 12 గంటలకు మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు సురేఖ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డీఈవో ప్రణీత, ఎంఈవో జయశీల హాజరవుతున్నట్లు తెలిపారు. మహిళా సబ్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో ..

ఆదిలాబాద్ రూరల్, మార్చి 6 : ఆదిలాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్ఎం సోల్మన్ హాజరై సంస్థకు ఆదాయం తెచ్చిన మహిళా కండక్టర్లను శాలువాలతో సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. మేడారం జాతరలో ఎక్కువ ఆదాయం తెచ్చిన కండక్టర్, డ్రైవర్లను సన్మానించారు. మహిళా పారిశుధ్య కార్మికులకు డిపో మేనేజర్ కల్పన చీరెలు పంపిణీ చేశారు. కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జైనథ్‌లో..

జైనథ్, మార్చి 6 : మండలకేంద్రంలోని అంగన్‌వాడీల ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శృతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పోలీస్ హెల్ప్‌లైన్, బాలికల సంరక్షణ చట్టాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ క్రైం నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం ముగ్గులు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉట్నూర్: బస్‌స్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేస్తున్న మహిళా కండక్టర్లు

ఆదిలాబాద్ రూరల్ : మహిళా కండక్టర్లను సన్మానిస్తున్న అధికారులు

జైనథ్: మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ శృతి

'రైతు నేస్తం'తో ఆధునిక సాగుపై అవగాహన

- కలెక్టర్ రాజర్షిషా
- రైతునేస్తం కార్యక్రమం పరిశీలన

జైనథ్: వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

జైనథ్, మార్చి 6 : 'రైతు నేస్తం'తో ఆధునిక సాగుపై రైతులకు అవగాహన కలుగుతుందని కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానం చేస్తూ బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. మండలకేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన వ్యవసాయశాఖ వీడియోకాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని అధికారులు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సేంద్రియ పంటలను పండించే గంభీర్, రైతులను కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 20,101 రైతు వేదికల్లో మొదటి విడతగా 101 రైతు వేదికల్లో ఈ ప్రక్రియ ప్రారంభించిందన్నారు. కార్యక్రమంలో అదనపు ట్రైనీ కలెక్టర్ వికాస్ మహత్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతీవెంకట్‌రెడ్డి, తహసీల్దార్ శ్యాంసుందర్, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఏవో వివేక్, రైతులు పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రం పరిశీలన

ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజా సేవ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ రాజార్షి షా పరిశీలించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని దరఖాస్తులు పెట్టుకున్న వారికి గ్యారంటీ స్కీంలు అందేలా సవరణ చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ అనురాగ్‌ను ఎంపీపీ గోవర్ధన్, ఎంపీడీవో రవీంద్రనాథ్ సన్మానించారు. అనంతరం జైనథ్ మార్కెట్ యార్డును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్, పీఏసీఎస్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి కలెక్టర్‌కు అక్కడి పరిస్థితిని వివరించారు. మార్కెట్ కమిటీ యార్డులో నిర్మించిన షెడ్లకు పైకప్పులు ఏర్పాటు చేయాలని, జైనథ్, బేల మార్కెట్ యార్డుల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్, ఎంపీవో దిలీప్, డీఎం ప్రవీణ్, ఏడీ పుల్లయ్య, మార్కెట్ కార్యదర్శి మధుకర్, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు

ఎదులాపురం, మార్చి 6: నూతన కలెక్టర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన రాజర్షి షాను టీఎన్జీవోస్ జిల్లా నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యోగులందరూ ప్రజా సంక్షేమ పాలనకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు సంద అశోక్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల నవీన్‌కుమార్, నాయకులు తిర్మల్ రెడ్డి, నూర్‌సింగ్, ఓంప్రసాద్, సుజాత, రాధ, చంద్రశేఖర్, రాజేశ్వర్, గంగాధర్, రాజు, తాలూకా కార్యదర్శి అరుణ్ ,రజినీకాంత్, నవీన్, మహిళా ఉద్యోగులు రజిత, ఆశాజ్యోతి, కృష్ణవేణి, వార్డెన్ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగ్ ఉన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన

వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రైతులు

ఇంద్రవెల్లి, మార్చి 6: గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ రైతులకు ఆధునిక, సాంకేతిక విధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేదుకు రాష్ట్ర ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభించిందని ఏడీఏ రమేశ్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభించారన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో 101 వీడియో కాన్ఫరెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కేంద్రాల్లో రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పిస్తుందన్నారు. ఉట్నూర్ డివిజన్‌లోని రైతులు ఈ కేంద్రాల ద్వారా వ్యవసాయానికి సంబంధించి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఈ కేంద్రాలు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్‌సింగ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుమ్ర కేశవ్‌రావు, ఎంపీటీసీ ఆశాబాయి, మండల వ్యవసాయ శాఖాధికారి రాథోడ్ గణేశ్, జిల్లా పశువైద్యశాఖాధికారి కిషన్, ఏఎంసీ కార్యదర్శి రాజేశ్వర్, పీఏసీఎస్ సీఈవో ధరంసింగ్, ఏఈవో వీరయ్య, నవతేజ్, వివేక్, కరుణ, రైతులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

నేరడిగొండ, మార్చి 6 : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సూచించారు. బుధవారం మట్లొద్ది గ్రామంలో నిర్వహించి న ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఆధ్యాత్మికతతో మనసుకు ప్రశాంతత లభిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సమాజానికి క్షమాపణ చెప్పాలి

ఆదిలాబాద్ రూరల్, మార్చి 6 : అగ్రవర్ణాల నాయకులు ఉన్నత స్థానంలో ఉండాలనే ఆలోచనతో ఉన్న బాలూరి గోవర్ధన్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఎలాంటి గుర్తింపు లేక ఫ్రస్టేషన్‌కు లోనై బీఆర్ఎస్ నాయకులపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్ విమర్శించారు. బుధవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు జోగు రామన్నకు బామ్మర్దులంటూ మాట్లాడడం తగదన్నారు. దీనిపై ఎస్సీ, ఎస్టీ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే మాజీ మంత్రివర్గ జోగు రామన్న అధ్యక్షతన ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి మార్కెట్ చైర్మన్లుగా గుర్తింపు లభించిందన్నారు. దీనిని ఓర్వలేని బాలూరి డబ్బులు తీసుకొని పదవులు ఇచ్చారని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గోవర్ధన్‌రెడ్డి పార్టీ ఫిరాయింపుల్లో రూ. లక్షలు సంపాదించడమే కాకుండా బ్లాక్ మెయిల్‌కు పాల్పడే వ్యక్తిగా విమర్శలు పొందారని గుర్తు చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుమ్ర రాజు, మాజీ ఎంపీపీ జగదీశ్, విజ్జగిరి నారాయణ, రాజన్న, వేణు యాదవ్, డైరెక్టర్ పరమేశ్వర్, సతీశ్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందేలా చూడాలి

నార్నూర్, మార్చి 6: అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా చూడాలని ఐసీడీఎస్ సీడీపీవో శారద అంగన్‌వాడీ టీచర్‌కు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని జీన్‌గూడ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రక్తహీనత లోపాన్ని తగ్గించేందుకు పౌష్టికాహారం తీసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే ఆహార పదార్థాలు అంగన్‌వాడీకి వచ్చేవారికి తప్పనిసరిగా అందించాలని సూచించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్ పంచశీల తదితరులు ఉన్నారు.

పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇవ్వాలి

జైనథ్, మార్చి 6 : పిల్లల్లో భాషా నైపుణ్యాలు పెంపొందించడానికి పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇవ్వాలని దక్షిణ భారత నయీతాలీం కోఆర్డినేటర్ డాక్టర్ సీఏ ప్రసాద్ సూచించారు. బుధవారం లక్ష్మీపూర్ ఉన్నత పాఠశాలలో పుస్తక మిత్ర– ఎన్ఆర్ఐ వాసవి సంస్థ ద్వారా అందించిన గ్రంథాలయ పుస్తకాల వినియోగంపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. పాఠ్య బోధనలో ఒక భాగంగా గ్రంథాలయ పుస్తకాల వినియోగం ఉండాలని పేర్కొన్నారు. బోధనలో కథ, మాట, పాట, ఆట, గేయాలకున్న ప్రాధాన్యతను వివరించారు. నూతన పద్ధతులను పిల్లలకు చేర్చడానికి కథల పుస్తకాలు ఎంతో దోహదపడుతాయని చెప్పారు. పిల్లలతో కథలు చెప్పించడంతోపాటు గేయాలు పాడించారు. అనంతరం ఆనంద్‌పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం పోరెడ్డి అశోక్, జ్ఞానేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సీఐ ఫణిధర్

డీఎస్పీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఐ

ఆదిలాబాద్ రూరల్, మార్చి 6 : ఆదిలాబాద్ రూరల్ సీఐగా కే ఫణిధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన డీఎస్పీ లక్కిరెడ్డి జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. శాంతిభద్రతల పరిరక్షణపై దృష్టి సారించాలని డీఎస్పీ ఆయనకు సూచించారు.

డాక్టర్ స్లిప్ ఉంటేనే మందులు విక్రయించాలి

ఇచ్చోడ(సిరికొండ), మార్చి 6 : డాక్టర్ స్లిప్‌తో వచ్చే రోగులకు మాత్రమే మందులు విక్రయించాలని డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత ఆదేశించారు. బుధవారం సిరికొండ మండల కేంద్రంలోని మెడికల్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిషేధిత మందులను విక్రయించరాదన్నారు. ఎక్స్‌పైరీ డేట్‌ను పరిశీలించిన తర్వాతనే మందులు విక్రయించాలని సూచించారు. లైసెన్స్ ఉన్న వాళ్లే మెడికల్ షాపులు నడపాలని తెలిపారు. ఇక్కడ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఇంటర్‌లో 767 మంది గైర్హాజరు

ఆదిలాబాద్ రూరల్, మార్చి 6 : జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. బుధవారం నిర్వహించిన మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్‌కుమార్ పేర్కొన్నారు. ఈ పరీక్షకు 9016 మంది హాజరు కావాల్సి ఉండగా 8249 మంది హాజరై, 767 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

ఈవీఎంలపై అవగాహన

ఉట్నూర్ రూరల్, మార్చి 6: కన్నాపూర్‌లో బుధవారం తహసీల్ కార్యాలయ సిబ్బంది ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా సందేహాలను నివృత్తి చేశారు. ఈవీఎంల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది రామకృష్ణ, ఆనంద్, శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

ఎదులాపురం,మార్చి 6: విధులకు డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని టీఏవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పూసం సచిన్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వేల రూపాయల జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ పాఠశాల విధులకు డుమ్మా కొడుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటేనే గిరిజన విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు.

వైభవంగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

తాంసి(తలమడుగు), మార్చి 6 : భరంపూర్ కొండపై వెలసిన శ్రీలక్ష్మీగోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు కేదారేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 14వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి శనివారం అన్నదాన చేపడుతున్నట్లు వెల్లడించారు. బుధవారం అర్లి(కే) గ్రామంలో శ్రీలక్ష్మీగోదాదేవి వేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను బాజాభజంత్రీలతో ఊరేగించారు. మహిళలు స్వామివారికి మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది మల్లేశ్, ప్రతాప్, నరేశ్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఆత్రం భాస్కర్

ఉట్నూర్, మార్చి6: నేరడిగొండ మండలం బుగ్గారం సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు బుధవారం ఎదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న ఆత్రం భాస్కర్ క్షతగాత్రులను తన వాహనంలో దవాఖానకు తరలించి ఉదారతను చాటుకున్నారు. ఇక్కడ నాయకులు ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

పెండల్‌వాడలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

జైనథ్, మార్చి 6 : ఆదిలాబాద్ నియోజకవర్గంలోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. బుధవారం పెండల్‌వాడలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.25 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లు, మురుడు కాల్వల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కట్కం రాందాస్, పెండల్‌వాడ ఉప సర్పంచ్ నాగుల నరేశ్, పీఆర్ డిప్యూటీ ఇంజినీర్ కుందన్ పాండే తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నార్నూర్, మార్చి 6: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ గంగారెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో సైబర్ నేరాలపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోసపూరిత ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు ఓటీపీ చెప్పవద్దన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

ఆదిలాబాద్ రూరల్, మార్చి 6 : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనాల మల్లేశ్ కోరారు. ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం కమిషనర్ మొహమ్మద్ ఖమర్ అహ్మద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 నెలల పెండింగ్ వేతనాలు, 9 నెలల ఈపీఎఫ్, ఈఎస్ఐ పేరుతో కట్ చేసిన రూ. కోటీ 36 లక్షలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అగ్గిమల్ల స్వామి, దర్శనాల నగేశ్, జిల్లా నాయకులు ఆత్మారాం, జనార్దన్, వెంకటి, భరత్, మహేందర్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పీవో

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పీవో

ఉట్నూర్, మార్చి 6: నూతన కలెక్టర్ రాజర్షిషాను బుధవారం ఉట్నూర్ ఐటీడీపీ ఖుష్బూగుప్తా కలెక్టరేట్‌లో మర్యాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

పాఠశాల ప్రారంభం

ఇచ్చోడ(సిరికొండ), మార్చి 6 : సిరికొండ మండలం పాలవాగులో ఆదివాసీ ప్రజా సొసైటీ సభ్యురాలు సోయం కృష్ణవేణి బుధవారం పాఠశాలను ప్రారంభించారు. విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసి, పీవీని నియమించారు. బీజేపీ మండలాధ్యక్షుడు అమోల్, బీసీ మోర్చా మండలాధ్యక్షుడు సంతోష్ ఉన్నారు.

నేడు ఎల్ ఆర్ఎస్‌పై కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఎదులాపురం, మార్చి 6: ఎల్ఆర్ఎస్ పై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు , మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ అదే ఎల్ఆర్ఎస్ తో రూ. 20వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకునే ప్రయత్నం చేస్తున్నదన్నారు. గతంలో ఎవరైతే భూమి యజమానులకు తమ స్థలాలను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తు చేసుకున్నారో వారందరికీ ఉచితంగా స్థలాలను క్రమబద్ధీకరణ చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నదన్నారు. ధర్నాకు బీఆర్ఎస్ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు , కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు కమిటీల నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

16న లోక్ అదాలత్

ఎదులాపురం, మార్చి 6: ఈ నెల 16న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్ వీఆర్ఆర్ వరప్రసాద్ సూచించారు. బుధవారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో జిల్లా పోలీసు అధికారులతో ముందుస్తు సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. పరస్పర అంగీకారంతో కాంపౌండబుల్, క్రిమినల్, ఎక్సైజ్, సివిల్, బ్యాంకు, భూతగాదాలు, కుటుంబ కలహాల కేసులను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 9 నిర్వహించాల్సిన జాతీయ లోక్ ఆదాలత్‌ను 16వ తేదీన నిర్వహిస్తున్నామని వెల్లడించారు. సమావేశంలో జిల్లా న్యాయమూర్తులు డాక్టర్ శివరాంప్రసాద్, క్షమాదేశ్ పాండే, ప్రమీలాజైన్, మంజులాసుర్యవార్, తులసి దుర్గారాణి, పోలీస్ అధికారులు ఉన్నారు.

యువకుడి అదృశ్యం

ఇంద్రవెల్లి, మార్చి 6: భీంనగర్ కాలనీకి చెందిన బామ్నే రుతిక్(23) అదృశ్యమైనట్లు ఎస్ఐ దుబ్బాక సునీల్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రుతిక్ ఈ నెల 3న ఇచ్చోడలో తన స్నేహితుల ఎంగేజ్‌మెంట్ కార్యక్రమానికి వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లాడు. అప్పటి నుంచి ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు రుతిక్ కోసం వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బుధవారం యువకుడి తండ